నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఆగస్టు 09. 2024 | www.navatelangana.com

డెంగ్యూ వ్యాధిపై అవగాహన



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ పట్టణంలోని 21వ వార్డు, శేషాద్రి నగర్‌లో ఓ కుటుంబంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో గురువారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి వైద్య అధికారులను వెంట ఏసుకొని ఆ ఇంటి దగ్గరికి వెళ్ళింది. చుట్టుపక్క ప్రాంతాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని ఆ కాలనీవాసులకు అవగాహన కల్పిం చారు. ఆమె వెంట మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైద్యశాఖ అధికారులు, కౌన్సిలర్లు తిరుమల వెంకటేష్, ప్రశాంత్, అంగన్వాడి టీచర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకేచోట ఆరు పాములు



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మండలం ఉద్దండాపురం గ్రామంలో మెస్త్రీ సోమయ్య ఇంట్లో గురువారం పునాది దగ్గర ఒక పాము కనిపించింది. అప్రమత్తమైన ఆయన వెంటనే సర్పరక్షకుడు డా. సదాశివయ్య కు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న సదాశివయ్య తన శిష్యులు రాహుల్, చంద్రశేఖర్ లతో అక్కడికి చేరుకుని ఆ పామును పట్టుకోగా అదే రంధ్రం లో నుంచి మరో పాము రావటం గమని ంచారు. కొంచెం తవ్వి చూడగా ఒకేచోట 6 పాములున్నాయి. వాటిని చాకచక్యంగా సంరక్షించారు.అనంతరం డా. సదాశివయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువ శాతం నీరు బహిరంగ ప్రదేశాల్లోని రంధ్రాలలోకి పోవటం వల్ల పాములు బయటకి వచ్చి మానవ నివాస ప్రాంతాల్లో ఉంటాయన్నారు.పాములను పట్టుకోవటంతో సోమయ్య కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం

- ప్రజాప్రతినిధులు లేక అగమ్యగోచరం
- స్థానికంగా ఉండని పంచాయితీ కార్యదర్శులు
- గ్రామాలకు రాని ఇంచార్జ్ అధికారులు..
- ఆందోళనలో ప్రజలు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో పారిశుద్ధపనులు చేయలేక దుర్గంధం వెదజల్లుతున్నది.ముఖ్యంగా పంచాయితీ కార్మికులున్నా ..వారిని నియంత్రణ చేసే వారు కరువయ్యారు.గ్రామాలల్లో ఉండాల్సిన పంచాయితీ కార్యదర్శులు సొంత పట్టణాలలో ఉంటూ.. నియంత్రిస్తున్నారు.నోడల్ అధికారులు వారానికి 15 రోజులకోసారి మొక్కుబడిగా వస్తున్నారు.దీంతో ప్రజలకు అవసరమైన సదుపాయాలు ఏవీ చేయడం లేదు.తాగునీటితో పాటు పారిశుద్ధపనులు సైతం ఆటకెక్కాయి. బిజనపల్లి మండలం కేంద్రంలోని బస్టాండ్, ఎస్సీ కాలనీలు దుర్గంధం వెదజల్లుతోంది. ముఖ్యంగా వనపర్తి జిల్లా బస్టాండ్‌తో పాటు కొత్తకోట సైతం దుర్గంధం వెదజల్లుతోంది.వట్టెం,మహదేవుని పేట,రఘుపతి పేట,గుండూరు వంటి గ్రామాలు కంపుకొడు తున్నాయి. ఇంచార్జీలు గ్రామాలను తిరిగి సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నారు.



అపరిశుభ్రంగా పాలెం బస్టాండ్



బాలానగర్‌లో రోడ్డుపై మురికి నీరు..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

జిల్లా	జీపీలు	ఎంపీటీసీలు	జడ్పీటీసీలు
మహబూబ్‌నగర్	468	184	14
నాగర్‌కర్నూల్	461	212	20
వనపర్తి	255	128	14
నారాయణపేట	280	142	11
జోగులాంబ గద్వాల	255	141	12

ఉమ్మడి జిల్లాలో 1684 పంచాయితీలున్నాయి. వీటి పరిధిలో 7420 మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారు. ఎంపీటీసీలు మహబూబ్‌నగర్‌లో 169, వనపర్తిలో 114,గద్వాలలో 141,నాగర్‌కర్నూల్‌లో 147, నారాయణ పేటలో 148 ఎంపీటీసీలున్నారు. వీటితో పాటు మున్సిపాల్టీలు వనపరి, కోత్తకోట,పెబ్బేరు,ఆత్మకూరు, అమరచింత ఉన్నాయి. గద్వాల,అయిజ,అలంపూర్,వడ్డెపల్లి, నారాయణ పేట, కోస్గి, కొడంగల్, మక్తల్, నాగర్‌కర్నూల్ కల్వకుర్తి, అచ్చంపేట,కొల్లాపూర్ మున్సిపాల్టీలున్నాయి. కౌన్సిలర్‌లకు

గ్రామాలల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయిలో ఎంపీపీలు, జిల్లా స్థాయిలో జడ్పీటీసీలు, చైర్మెన్‌లు ఉండి గ్రామాల సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కారం చేసేవారు.సొంత డబ్బులు పెట్టి అయినా షానిటేషన్, వీదిలైట్లు వేసి నిధులు వచ్చిన తర్వాత డబ్బులు తీసుకునే వారు. వీరి పదవీ కాలం ముగియడంతో గ్రామ సమస్యలు పట్టించుకునే నాధుడే లేడు.నోడల్ అధికారుల పేరుతో ఇంచార్జీలున్నా... గ్రామాల మోహం చూడటం లేదు.నిధులు లేకుండా మమ్మలను ఇంచార్జీలను పెట్టి ఏమి ఉపయోగమని ఎదురు ప్రశ్నిస్తున్నారు. స్థానిక ఎన్నికలు జరిపి మౌళిక సమస్యలు పరిష్కారం చేయాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరారు.

ఇంకా పదవీకాలాం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రజా ప్రతినిధులకు మాత్రం పదవి పోయింది. ఉమ్మడి జిల్లాలో 45 లక్షల జనాభా ఉంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌళిక వసతులు ఏర్పాటు చేయాల్సి ఉంది. గ్రామ పంచాయితీ సిబ్బందిని పెంచాలి. ముఖ్యంగా గ్రామాలల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌లను పారిశుద్ధ కార్మికులనే వాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పారిశుద్ద పనులు చేపట్టాలి

జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా... పారిశుద్ధ్య సమస్యలున్నాయి. కొన్ని గ్రామాలల్లో అయితే దుర్గంధం వెదజల్లుతోంది. బ్లీచింగ్ చల్లే వారు సైతం లేకపోవడం విచిత్రం.స్థానికంగా పంచాయితీ కార్యదర్శులు ఉండటం లేదు. ఇక ఇంచార్జీ నోడల్ అధికారులు సైతం అందుబాటులోకి రాకపోవడంతో సమస్య జటిలంగా మారింది.

ఆర్. శ్రీనివాసులు,
సీఐటీయూ జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

దళిత జనాభా నిష్పత్తికి అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

కేంద్రంలోని బీజేపీప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సమీక్షించి దళితుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించి వాటి ఖర్చు చేయాలని కేవీపీఎస్ జిల్లా జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో ధర్నా చేశారు. ఈ ధర్నా ఉద్దేశించి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు మాట్లాడుతూ నీతి ఆయోగ్ సిఫారుసుల ప్రకారం దళి తుల జనాభా ప్రకారం 16.2శాతం కేటా యించాలన్నారు. కానీ గత పది సంవత్సరాల బడ్జెట్లో 11శాతం దాట లేదన్నారు. లక్ష్యం లేని కేటాయింపుల ట్రెండు కొనసాగుతుందన్నారు.దాదాపు 3.2.శాతం(46,195 కోట్ల రూపాయలు) మాత్రమే నేరుగా ఎస్సీలకు చేరుతుందని అన్నారు.బడ్జెట్ కేటాయింపులు వేయాలని పెంచాలని, ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం జాతీయ స్థాయిలో అమలు చేయాలని, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. షెడ్యూల్ కులాలను సామాజిక అభివృద్ధిలోకి తీసుకు రావడానికి బడ్జెట్లో కేటాయింపులను సమీక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచలపల్లి హనుమంతు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్‌నాయకులు మనోహర్, భగవంతు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి



నవతెలంగాణ- జడ్చర్ల

కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని పట్టణకమిటీ ఉపాధ్యక్షులు కేశవులు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రానికి అందించ నున్నట్టు పట్టణకమిటీ ఉపాధ్యక్షులు కేశవులు అన్నారు.జడ్చర్ల మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల దశల వారి పోరాటం నాలుగో రోజున చేరింది. సందర్భంగా ఉదయం (5) గంటలకు హాజరు పాయింట్ల వద్ద కావేరమ్మ పేట, జడ్చర్ల కార్మికులను కలుసుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేశవులుపట్టణ అధ్యక్షుడు మహేష్, ఆర్గనైజేషన్ కార్యదర్శి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ లు గత న(3) రోజుల నుండి మున్సిపల్ కార్మికులు విధుల్లో భాగంగా శానిటేషన్ విభాగంలో రోజువారి నిరసన కార్యక్రమంలో భాగంగానే గురువారం నాలుగో రోజున డిమాండ్ బ్యాడ్జిలు ధరించి తమను నిరసన తెలుపుతున్నామని తెలిపారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సమ్మ శ్యామల,జంగమ్మ,అంజమ్మ, లక్ష్మమ్మ యాదగిరి వెంకటేశు, ఆటో డ్రైవర్లు శివ,కృష్ణయ్య, గిద్ద శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని తక్షణమే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ని తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలిపారు.కార్యక్రమంలో సి. వెంకటేష్ డివిజన్ కార్యదర్శి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి సిహెచ్ రాంచందర్ , ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె ఎస్ దేవదానం, సాంబశివుడు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ఆర్ మన్యం , ఐఎఫ్టియూ జిల్లా నాయకులు చంద్రన్న, గణేష్, రాజు, బాలు, బాలస్వామి, కోళ్ళ అంజన్న, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సమాజ మార్పుకు కృషి చేసిన ఆదర్శ ఉపాధ్యాయ నేత కర్నాటి రాం రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సమాజ మార్పు కోసం కృషి చేసిన ఆదర్శ ఉపాధ్యాయ నేత కర్నాటి రాం రెడ్డి అని సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ సీపీఐ)ఉం) జిల్లా కార్యదర్శి ఏ రాములు,యూటీఎఫ్ వ్యవస్థాపక నాయకులు ఆర్ రామ్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా తొలి మహబూబ్‌నగర్ కన్వీనర్ అధ్యక్షుడు కర్నాటి రాంరెడ్డి ప్రథమ వర్ధంతి సభ మహబూబ్ నగర్ లోని గోపాల్ రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ నిర్మాణానికి ఎంతగానో కృషి చేశారన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతల పట్ల చక్కని అవగాహన కలిగి సామాజిక సమస్యలపై ఉద్యమించిన సామాజిక వైద్యుడు రామ్ రెడ్డిని కొనియాడారు. తన కుటుంబం కన్నా సమాజమే మిన్నగా భావించి ఉమ్మడి పాలమూరు జిల్లాలో అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారన్నారు. అక్షరాస్యత ఉద్యమం, సారా ఉద్యమం, కరువు అంబలి కేంద్రాలు తదితర సమస్యలపై స్పందించి తనవంతు పోరాటాలను నిర్వహించారని గుర్తుచేశారు. అనంతరం యూటీఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షులు ఎపి మల్లయ్య మాట్లాడుతూ నేడు ఆనాటి తరం త్యాగాలను గుర్తు చేసుకోవడం ఈ తరం బాధ్యత అన్నారు. ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో చరిత్రను మార్చివేస్తున్నాయన్నారు.బీజేపీచేసే అగడాలను నేటితరం అడ్డుకోవాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్, రాష్ట్ర పూర్వ కోశాధికారి కిష్టయ్య, సీనియర్ నాయకులు లక్ష్మయ్య ,కృష్టారెడ్డి, సత్యనారాయణరెడ్డి రైతు సంఘం నాయకుల కిషోర్, కే రామ్ రెడ్డి కుమారులు శివారెడ్డి, శశిధర్ రెడ్డి ,కుమార్తెలు వనజ, ఇందిరా,యూటీఎఫ్ నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



వయనాడ్ వరద బాధితులకు విరాళాలు అందించండి

- సీఐటీయూ రాష్ట్రనాయకులు కిల్లె గోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ వయనాడ్ వరద బాధితులకు ఉదారంగా విరాళాలు అందించండని సీఐటీయూ రాష్ట్ర నాయ కులు కిల్లే గోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి,గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏం వెంకటేష్ గౌడ్ అన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలో షాపు యజమాల నుంచి గురువారం విరాళాల సేకరణ చేశారు. రోడ్డుకు ఇరువైపులా 75 షాపుల నుంచి 6,280 రూపాయలు వసూలు చేసి సీఐటీయూ రాష్ట్ర కమిటీకి అందజేశారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి జి నారాయణ, బండి చంద్రమ్మ ,అంజమ్మ, మైసమ్మ, కందూరు వెంకటయ్య, వెంకటేష్, రాఘవేందర్, కృష్ణయ్య పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ లో..

మహబూబ్ నగర్ : కేరళలో వాయినాడు వరద బాధితులకు సంఘీభావంగా నిధి సేకరించినట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు. గురువారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రూ.2,900 నిది సేకరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిల్డింగ్ మిల్లర్స్ అసోసియేషన్ కార్మికుల దగ్గర ఇతర భవన నిర్మాణ కార్మికులతోరూ.6,700 నిధులు సేకరించామనిజిల్లా భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వరద గాలన్న తెలిపారు.శేఖర్,బోయపల్లి శ్రీను, వెంక టయ్య, చెన్నయ్య,రాజు,వన్వాడ అంజన్న ,తాటి కొండ కృష్ణయ్య,ఆంజనేయులు, నరసింహులు పాల్గొన్నారు

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు దీప్లా నాయక్ ఆధ్వర్యంలో రూ.8500 విరాళాలు సేకరించి పంపించారు. ఆయన వెంట మండల సీపీఐ(ఎం) నాయకులు భీమ్లా నాయక్ నాయకులు ఉన్నారు.

12 నుంచి హజ్రత్ రవూఫ్ బాబా ఉర్సే షరీఫ్ వేడుకలు

నవతెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రం వీరన్నపేటలో గల హజ్రత్ సయీద్ మహ్మద్ రవూఫ్ బాబా దర్గా 46వ ఉర్సే షరీఫ్ వేడుకలను ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా ముతవల్లీ మహ్మద్ అబ్దుల్ గఫూర్ నియాజీ అన్నారు. దర్గా ఆవరణలో గురువారం ఉర్సే షరీఫ్ వేడుకల పోస్టర్లను మతపెద్దలు ఆల్ ఇండియా సున్నీ ఉల్ మా మషాయాఖ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి మౌలానా మొహెసిన్ పాషా ఖాద్రీ, మౌలానా వారిస్ పాషా ఖాద్రీ షర్ఫీ, మహ్మద్ ఇబ్రాహీం ఖాద్రీ షర్ఫీ (ఖాదిమ్ దర్గా), మొయిజుద్దీన్ ఖాద్రీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముతవల్లీ మాట్లాడుతూ 12వ తేదీ రాత్రి 7.30 గంటలకు గుస్లే షరీఫ్ (జలాభిషేకం), 9 గంటలకు జల్సా ఫైజానే అవులియల్లా ధార్మిక సభ ఉంటుందని తెలిపారు. సభలో ప్రముఖ ధార్మికవేత్త మౌలానా సయ్యద్ అజీజుల్లా ఖాద్రి, మౌలానా మొహసిన్ పాషా ఖాద్రీ తదితరులు పాల్గొని సందేశాలు ఇస్తారని తెలిపారు. వేడుకల్లో ప్రధానఘట్టమైన గంథోత్సవ ఊరేగింపు ఈనెల 13వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు ఉంటుందన్నారు.కార్యక్రమంలో సయ్యద్ యూసుఫుద్దీన్ ఖాద్రీ, హఫీజ్ మహ్మద్ బిలాల్, మకీన్ అన్సారీ పాల్గొన్నారు.

కోనో కార్పస్ మొక్కల తొలగింపు

నవతెలంగాణ- జడ్చర్ల



ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పద్మావతి కాలనీ రోడ్లవెంబడి, పార్కుల్లో ఈ మొక్కలను దశలవారీగా తొలగించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడు తూ.. కోనో కార్పస్ మొక్కలు పర్యావరణాన్ని హాని చేయడంతో పాటు ప్రజల శ్వాసకోశ సంబంధిత వ్యాధు లకు కారణమవుతుందనే కోనో కార్పస్ మొక్కలను తొలగిస్తున్నామన్నారు. పట్టణంలోని పద్మావతి కాలనీ రోడ్లవెంబడి,పార్కుల్లో ఈ మొక్కలను దశలవారీగా తొలగిస్తామన్నారు.అనంతరం ఆక్సిజన్ అందించి, ఆరోగ్యాన్ని పెంపొందించే మొక్కలను నాటి గ్రీన్ వార్డుగా రూపొందిస్తామని ఆయన తెలిపారు. రోడ్డుపైన గుంతలను తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించారు. కాలనీలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డితో,జైపాల్‌రెడ్డి,వంశీ,వెంకటేష్, వేణు,శేఖర్,మల్లేష్ గౌడ్,ఆశవర్కర్, అంజిబాబు,రాధాకృష్ణ, పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ- జడ్చర్ల

ప్రజలు చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో స్వచ్ఛదనం పచ్చ దనం స్థానిక డా.బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమాన్ని వృక్షశాస్త్ర విభాగం యూనిట్ 3 ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్ ఇటీవల వర్షాలకు పెరిగిన కలుపు, చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య ,వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.నర్మద, గార్డెన్ సమన్వయకర్త బి. సదాశివయ్య అధ్యాపకురాలు లత, వాలంటీర్లు పాల్గొన్నారు.

హన్వాడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్య క్రమంలో గ్రామంలోని ప్రజలు చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో యశోదమ్మ తహల్దార్ కిస్టే నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంకి హాజరై మొక్కలు నాటారు. గ్రామంలో పురవీధుల గుండా పరిశీలి ంచారు.కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ యాదయ్య నాయకులు బసిరెడ్డి రఘుపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ డీసీసీ కార్యదర్శి వేముల కృష్ణయ్య శ్రీశైలం పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్‌కు విప్లవ జోహార్లు



మహబూబ్ నగర్ : భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ సీపీఐ(ఎం) బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య గురువారం కలకత్తాలో అనారోగ్యంతో మరణించినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో చంద్రకాంత్ అధ్యక్షతన సంతాప సభలో నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్,ఆర్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ భట్టాచార్య 1944లో జన్మించి ,బెంగాల్ రాష్ట్రంలో యువజన ఉద్యమ నాయకుడిగా ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించా రన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , రామదాసు,జి.రాజ్ కుమార్, భరత్, నందు, పద్మ ,సురేష్, భగవంతు ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య గురువారం కన్నుమూశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు తెలిపారు. 2000 నుంచి 2011 వరకు ఆయన బెంగాల్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు.సీఎంగా కాకుండా పార్టీ పోలిటి బ్యూరో సభ్యులుగా బుద్దదేవ్ పనిచేశారన్నారు.ఆయన మృతికి సీపీఐ(ఎం) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుందన్నారు.

మల్టీపర్పస్ విధానంను రద్దు చేయాలి : సీఐటీయూ



మహబూబ్ నగర్‌లో..

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలల్లో పనిచేస్తున్న కార్మికులను మల్టీపర్పస్ విధానంలో తీసుకొని వెట్టి చాకిరి చేయిం చుకుంటున్నారని తక్షణమే ఆ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ఉపా ధ్యక్షులు వి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ అనుబంధ సంఘం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు భూత్పూర్ మండలంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని గ్రామాల్లో సఫాయిపని పనులు బందు చేసి ఒకరోజు సమ్మె నిర్వహించారు.అనంతరం మండల పరిషత్ పర్యవేక్షకులు విజయ్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు.

మహబూబ్‌నగర్ :జిల్లాలో గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మెలో భాగంగా ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ కోశాధికారి బి చంద్రకాంత్, ,సీఐటీయూ జిల్లా నాయ కులు రాజ్ కుమార్ ,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాజుల పాండు, అంకర్లశ్రీశైలం ,బ్యాగరి మొగు లయ్య, సాకలి ప్రవీణ్, వలిగిరిసత్యం,కృష్ణయ్య, రాములు పాల్గొన్నారు.

జడ్చర్ల : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాల యంలోని సీనియర్ అసిస్టెంట్‌కి వినతి పత్రం అందించారు. కార్యక్ర మంలో జంగయ్య, కృష్ణయ్య, సాయిలు ,నాగయ్య ఆశన్న ,తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లటౌన్‌లో..

మహమ్మదాబాద్ :మండలంలోని పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూని యన్ సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీఆధ్వర్యంలోగురువారం. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేశారు. .అనంతరం తహసీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,శివ రాములు,రఘు,వెంకటయ్య చంద్రమ్మ, వెంక టమ్మ చంద్రకళ, సంజమ్మ, నాగమణి, మొగులమ్మ, డి రాములు,ఆర్ కిష్టయ్య, రాములు పాల్గొన్నారు.

16న ఎల్లమ్మ బోనాలు


నవతెలంగాణ-జడ్చర్ల



గంగాపూర్ ఎల్లమ్మ బోనాల పండుగకు రావాలని తెలంగాణ ఐజి రమేష్ రెడ్డిని జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామస్తులు కలిశారు. జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలో ఈ నెల 16 న జరిగే ఎల్లమ్మ బోనాల పండుగకు హజరై విజయ వంతం చేయాలని కోరారు.అదేరోజు లక్ష్మిచెన్నకేశవస్వామిని దర్శించుకుంటారని తెలిపారు. అనంతరం మన్యం రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ఇండియన్ ఓవర్సీస్ ప్రెసిడెంట్ హుస్నాబాద్ రామ్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, మాదేశ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రవి, శంకర్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలో తీర్మాలపూర్ గ్రామనికి చెందిన వడ్డే యాదగిరి(35) అనారోగ్యంతో మృతి చెందారు. యాదగిరి(35) మృతికి బీఆంఎస్ పార్టీ యువనేత చించోడ్ అబిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు, నర్సింలు, భాస్కర్,నర్సింలు, వెంకటేష్, నర్సింలు, తిరుపతయ్య, ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి: అదనపు కలెక్టర్



నవతెలంగాణ-వనపర్తి

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు మహిళలు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ సూచించారు. గురువారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో జిజియాబాయి మహిళా సంఘం సభ్యురాలు శిరీష నెలకొల్పిన సాయి స్టీల్ బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభ కార్యక్రమాల్లో ప్లాస్టిక్‌ను అధికంగా వాడి పడేస్తామని, పడేసిన ప్లాస్టిక్ సులువుగా నాశనం కాకుండా పర్యావరణా న్ని కలుషితం చేస్తుందన్నారు. అందువల్ల ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్టీల్ వాడకం పెంచాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘం సభ్యురాలు స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, ఎడిషనల్ పీడీ భీమ య్య, ఎంపీడీఓ రాఘవ, ఎంపీఓ సుదర్శన్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చెన్నమ్మ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ

నవతెలంగాణ-వనపర్తి



కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు వనపర్తి జిల్లాలోని ఎనిమిది కేంద్రాల్లో రూ.53,661 సేకరించామన్నారు. సేకరించిన విరాళాలను పార్టీ రాష్ట్ర కమిటీకి పంపించామని తెలిపారు. వరదల్లో సర్వం కోల్పోయి ఎందరో నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కోసం విరాళాలు అందజేసిన జిల్లా ప్రజలకు సీపీఎం జిల్లా కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు

అరగంట కేటాయించండి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



మహిళా సంఘాల సభ్యులకు మెమెంటో అందజేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి వారం అరగంట సమయం కేటాయించాలని ఆదర్శ్ సురభి మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా గురువారం ఆరోగ్య సంరక్షణ దినంగా పాటిస్తూ స్థానిక మహిళా సమాఖ్య భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుంచి ప్రారంభమైన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం శుక్రవారం డ్రై డే వరకు కొనసాగుతుందన్నారు. నిలువ నీటిలో దోమలు వ్యాప్తి చెందుతాయని వాటిని నివారిం చేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని ఇంటి పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో కనీసం ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలన్నారు. జిల్లాలో దాదాపు లక్షల మంది మహిళలు సంఘాల్లో ఉంటారని అందువల్ల మహిళా సమాఖ్య సభ్యులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ మాట్లాడుతూ దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న డ్రైడే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్ర మోహన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, డా. సాయి నాథ్‌రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోండి

వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని నాగవరం శివారు ఉరగుట్ట వద్ద కొత్తగా నిర్మితమైన జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ఆయన అదనపు కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వీధి కుక్కలను ఇక్కడికి తెచ్చి సురక్షితమైన పద్ధతిలో శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఎనిమల్ వెల్ఫేర్ కేర్ సెంటర్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్స అనంతరం వారం రోజులు అక్కడే వాటి ఆరోగ్య సంరక్షణ చేసేవిధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ ను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి ప్లాస్టిక్ ను అమ్మేయడంతో పాటు తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచించారు. అదేవిధంగా బయో మైనింగ్‌ను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పి సీఈవో యాదయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం దళితుల బడ్జెట్‌ను సమీక్షించాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



నవతెలంగాణ-వనపర్తి

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ద్రోహం చేసిందని, ఆ బడ్జెట్ సమీక్షించి సవరించాలని వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి మాట్లాడారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమర్పించిన బడ్జెట్‌లో దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించి, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని అన్నారు. దేశంలో 20 శాతం దళిత జనాభా ఉంటే కేవలం 11 శాతం మాత్రమే నిధులు కేటాయించి పది సంవత్సరాల కాలంలో మూడు, నాలుగు శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసి దళితులకు ద్రోహం చేసిందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తుందన్నారు. మహిళలకు జనాభా లెక్కన నిధులు కేటాయించకుండా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా మహిళలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు కొనసాగించాలని, ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. దళితులపై అఘాయిత్యాలు జరగకుండా ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు గంధం ఘట్టన్న, బీసన్న, ఐద్వా జిల్లా అధ్యక్షులు గద్వాల సాయిలీల, రమేశ్, శంకర్, బిచ్చన్న బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ- వనపర్తి

శుక్రవారం నిర్వహించే క్విట్ ఇండియా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా కమిటీ నాయకులు కోరారు. గురువారం సిఐటియు వనపర్తి జిల్లా కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని, ఆగస్టు 9న క్విట్ ఇండియా దినోత్సవం జయప్రదం చేయాలని వారు కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సిఐటి యు నాయకులు శ్రీనివాసులు, దాసు, రామచంద్రయ్య, మద్దిలేటి సిఐటి యు, ఏఐటియుసి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బుద్ధదేవ్ బట్టాచార్య

- ఆయన మృతి పార్టీకి తీరని లోటు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జబ్బార్



వనపర్తిలో బుద్దదేవ్ బట్టాచార్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజా పోరాటాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య అని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ అన్నారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (80) ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మరణ వార్త తెలిసిన వెంటనే పార్టీ జిల్లా కమిటీ తరపున పార్టీ కార్యాలయంలో బుద్ధదేవ్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ నాగేశ్వర్ పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 2000 సంవత్సరం నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. విద్యార్థి దశ నుండి మరణం వరకు ఆయన సిపిఎంలో కొనసాగారన్నారు. ఆయన మృతి సిపిఎం పార్టీకి, బెంగాల్ ప్రజలకు తీరని లోటన్నారు. బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం. ఆంజనేయులు, ఏ.లక్ష్మి, సభ్యులు బ్రహ్మాచారి పురుషోత్తం అడ్వకేట్స్, గంధం నాగరాజు, గట్టయ్య, సాయిలీల, ఉమా, కవిత, మహేష్ పాల్గొన్నారు.



అమరచింతలో బుద్దదేవ్ బట్టాచార్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అమరచింతలో..

మహబూబ్‌నగర్ డెస్క్: అమరచింత మున్సిపాలిటీలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో గురువారం బుద్ధదేవ్ భట్టాచార్య మృతిపై సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్లో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి, రాఘవేందర్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బుద్ధదేవ్ భట్టాచార్య 11 ఏండ్లుగా ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించారని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు రఘు, చంటి, రాములు, కరుణాకర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు




కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్లరాజు, పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్రికుంట పాల కేంద్రం దగ్గర ఒకరోజు సమ్మెలో భాగంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు అధ్యక్షతన గురువారం సమ్మె నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ పేరుతో తీసు కొచ్చిన విధానం వల్ల నైపుణ్యం లేని పనులు చేయటంతో విద్యుత్తు స్తంభాలెక్కిన కార్మికులు ట్రాక్టర్ నడిపిన కార్మికులు అనేకమంది చనిపోయారన్నారు. రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని, పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులాగానే జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్‌ను అనేకమార్లు కలిసి సమస్యల పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలేదని అందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజు సమ్మె సఫాయి బంద్ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయి పడిన పెండింగ్ వేతనాలను మొత్తం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పర్మినెంట్ కనీస వేతనాలు అమలు చేయాలని జీవో నెంబర్ 51ని సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిని నియమించాలని అందులో పనిచేస్తున్న ఇతర సిబ్బందిని వారి అర్హతలను బట్టి పరిగణలోకి తీసుకోవాలని, ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షలు చెల్లించాలని, పంచాయతీ ఉద్యోగ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, సూర్యవంశం రాము, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ రాములు, మద్దిలేటి, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప, శ్రీను, హనీఫ్, ఎల్లస్వామి, కిషన్ సుగ్రీవుడు యాదగిరి. దాసు బాలయ్య హుస్సేన్. అత్తర్ పాషా. బాలకృష్ణ చారి. రాములు రామచంద్రయ్య. సురేష్ వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం



ఆత్మకూరులో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కొనసాగుతున్నది. గురువారం ఆత్మ కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నిర్మూలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కమిషనర్ నాగరాజు,తిప్పడంపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యులు నందకిషోర్, నిస్సార్, సిహెచ్ఓ సురేష్, పిహెచ్ఎం ప్రమీల, ప్రధా నోపాధ్యా యుడు బాలరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

మూలమల్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిస రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి తాసిల్దార్ రాజు, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి , ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆత్మకూరులో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ -మదనాపురం

వర్షాకాల సీజన్లో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మదనాపురం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో గురువారం వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. గదులలోకి దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ కాటువల్ల మెదడు వాపు, చికున్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాదులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. కావున ఇంటి పరిసరాల్లో నీటి నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలని సూచించారు. అనంతరం మదనాపురంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున్, కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద, గురుకుల వైద్యులు డాక్టర్ ఆనంద్, ఏఎన్ఎం నర్మద, వైద్య సిబ్బంది, గురుకుల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్మికులు విద్యార్థులు ఉన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం



నవతెలంగాణ-ఆత్మకూర్

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని ఐసీడీఎస్ సూ పర్ వైజర్ శ్రీలత అన్నారు. గురువారం ఆత్మ కూరు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీలత తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంత, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ- పెబ్బేరు

మండలంలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వడ్డే కురుమూర్తిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. వడ్డే కురుమూర్తి భార్య చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అతని తమ్ముడు దగ్గర ఉంటున్నారు. బుధవారం కురుమూర్తి మద్యం మత్తులో తన తమ్ముడి ఇంటికి వెళ్లి తన పిల్లలతో గొడవ పడడంతో పాటు మరదలిపై దాడి చేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కురుమూర్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రతి ఎకరాకు సాగునీరందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం ఆయన గోపాల్పేట మండలంలోని జాకీర్ధర్ కాలువ, గుడిపల్లి రిజర్వాయర్ ప్రధాన కాలువలతో పాటు బుద్దారం కుడి, ఎడమ కాలువలు, పెద్దమందడి, ఖిల్లా ఘనపురం, మామిడమాడ నేరుడు చెరువు, మున్ననూర్, తిరుమలాపూర్, చందాపూర్, ఖాన్ చెరువు, కాలువల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ 15 రోజుల వరకు రైతులకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని నిరంతరాయంగా నీటిని విడుదల చేయా లని అధికారులను ఆదేశించారు. కాలువల వెంట ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిధుల మంజూరు గురించి తాను చూసుకుంటానన్నారు. రైతులు ఎవ్వరూ అధైర్య పడకూడదని, నియోజకవర్గ పరిధిలోని ప్రతి చెరువును నింపడం తన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన పాన్‌గల్ ఎస్సై

నవతెలంగాణ- పాన్‌గల్



పానగల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు గురువారం ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహ రిస్తూ, సమస్య పరిష్కరించే దిశగా బాధితులకు ధైర్యం కల్పించేలా విధులు నిర్వర్తించాలని సూచించారు.

అమరచింత పట్టణంలో సమస్యలను పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు సీపీఎం నాయకుల వినతి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అమరచింత మున్సిపాలిటీలోని 4వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకుడు ఎస్.అజయ్ మాట్లాడుతూ నాల్గవ వార్డులో ఎన్నో ఏండ్లుగా శిథిలావస్థలో ఉన్న ఇనుప కరెంటు స్తంభాలను తొలగించి కొత్తవాటిని వేయాలని, మహిళలకు ప్రత్యేకంగా సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. వార్డులోని పార్కు కంపచెట్లు చెత్తాచెదారంతో నిండుకుందన్నారు. పార్కులోని కంపచెట్లను తొలగించి శుభ్రం చేయాలని, కమ్యూనిటీ భవనం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. ఆలాగే పట్టణంలో మురుగు కాల్వలను శుభ్రం చేసి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్యాంసుందర్, వినోద్, నెపోలియన్, జాన్, రవి, రాజు, చిన్న, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ గీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత గ్రామపంచాయతీ వద్ద నిర్వహించనున్న వైద్య శిబిరంలో వృద్ధులకు బీపీ, షుగర్ , మోకాళ్ల నొప్పుల వంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు. వైద్య శిబిరాన్ని పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -పెబ్బేరు

శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామానికి చెందిన తెలుగు అబ్బుల్లా అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్‌రెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించి రూ.5వేలు అందజేయాలని స్థానిక నాయకులకు సూచించారు. గురువారం బీరం రాజశేఖర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య నాయుడు, తెలుగు రాములు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందజేశారు. వారి వెంట బీసీ సెల్ మండల అధ్యక్షుడు పలుస రాజా గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

డెంగీ వ్యాధిని తరిమికొడదాం



నవతెలంగాణ-ఆత్మకూరు

డెంగీ వ్యాధిని తరిమికొట్టాలని డాక్టర్ నందకిషోర్ పిలుపు నిచ్చారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ డెంగీ వ్యాధి దోమ కాటు వల్ల వస్తుందని అందుకు దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం దోమల నివారణ కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సురేష్, పిహెచ్ఎం ప్రమీల, ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

నవతెలంగాణ -మదనపురం

మదనాపురం మండలం అజ్జకోలు గ్రామ శివారులో రామన్‌పాడు కుడి కాలువలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం మృతుడి వయస్సు దాదాపు 45 నుంచి ఉంటుందన్నారు. వారం రోజుల క్రితం నీటి ప్రవాహంలో మృతిచెందినట్లు ఉందన్నారు. మృతిడి శరీరంపై తెలుపు రంగు బనియన్, బ్రౌన్ కలర్ ఫుల్ డ్రాయర్ ఉందని అజ్జకోలు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తండ్రి బాలరాజు గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

భట్టాచార్య మృతి కార్మిక లోకానికి తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-బల్మూరు

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో 11ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన బుద్ధదేవ్ భట్టాచార్య అనారోగ్యానికి గురై మరణించడం సీపీఐ(ఎం) పార్టీకీ, కార్మిక లోకానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యనాయక్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు లాల్ అహ్మద్ ఆంజనేయులు, భారీమామ్, బాలయ్య, చిరంజీవి, వెంకటయ్య కార్మికులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తాడూర్

గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మోరి కాలువలను పరిశుభ్రపరచాలని సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి ఎనుపోతుల కాశన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీవాడలో రోడ్డుపై పారుతున్న మురికినీరు, పరిసరాలను గురువారం సీపీఐ(ఎం) బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలలో పరిశుభ్రత అస్తవ్యస్తంగా మారిందని ప్రభుత్వం వెంటనే పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ లాంటిది కూడా రోడ్లపై చల్లడం లేదన్నారు. గ్రామంలో విద్యుత్, మంచినీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అనేక పాత ఇండ్లు ఉన్నాయని అవి ఎప్పుడు కూలిపోతాయో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారిని గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాశన్న, నాయకులు బలరాం, సుదర్శన్, పరశురాములు, వీరస్వామి, ఎల్లస్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

జనాభా ధామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ-కందనూలు

జనాభా ధామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలుకు చట్టం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ వ్యాప్తంగా నిరసనలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సమర్పించిన బడ్జెట్-2024 సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టో దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. ఈ కార్యక్రమంలో సుమంత్, వెంకటయ్య, రాములు, చంద్రయ్య, కృష్ణయ్య పాష, తదితరులు పాల్గొన్నారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆటో అండ్ క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్ డిమాండ్ చేశారు. గురువారం కొల్లాపూర్ తాలూకాలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆటో స్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్‌లతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆటో అండ్ క్యాబ్ డ్రైవర్‌ల బతుకులు అరకొర కిరాయిలతో మహాలక్ష్మి పథకం పేరు మీద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల మంది ఆటో డ్రైవర్ కార్మికులు తమ కుటుంబాలు గడవాలంటే ఆటోని నమ్ముకుని జీవిస్తున్న ఆటో కార్యం కూడా పరిస్థితి చాలా ఘోరంగా తయారైందన్నారు. ఆటో డ్రైవర్ రూ.12వేలు ఇచ్చి, ఆటో అండ్ క్యాబ్ డ్రైవర్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.కిరణ్ కుమార్, జిల్లా నాయకులు ఎండి.యూసుఫ్, కొల్లాపూర్ ఆటో యూనియన్, డ్రైవర్స్ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ శిక్షణ తరగతులు

నవతెలంగాణ-అచ్చంపేట

జిల్లాలోని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, యువకులకు ఆర్‌జీపీఆర్‌ఎస్ ద్వారా ఈనెల 16,17 తేదీలలో రెండు రోజుల శిక్షణ తరగతులను అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ రాచమల్ల సిద్ధేశ్వర్ తెలిపారు. గురువారం వనమాలికలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఆల్ ఇండియా చైర్మన్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్, జిల్లా ఆర్‌జీపీఆర్‌ఎస్ అధ్యక్షులు చత్రునాయక్, మండల నాయకులు విజయ్ కుమార్, ధనుస్సు, పవన్, కృష్ణ నాయక్, శివ జయరామ్ పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరణ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం), సీఐటీయూ, గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో కేరళలోని వాయునాడులో వరదల మూలంగా సర్వం కోల్పోయిన బాధితుల కోసం మండల కేంద్రంలోని పలు దుకాణాదరుల వద్ద, సానుభూతిపరుల వద్ద విరాళాల సేకరణ చేశారు. విరాళాలు మొత్తం రూ.6,218 సేకరించినట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.దశరథం, మండల సీఐటీయూ కన్వీనర్ ఇంద్రకంటి భాగస్వామి, గ్రామ పంచాయతీ కార్మికులు తెలిపారు. విరాళం ఇచ్చిన వారందరికీ సీపీఐ(ఎం), సీఐటీయూ, గ్రామ పంచాయతీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తింపు లేని ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శివవర్మ

నవతెలంగాణ-కందనూలు

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రవేట్ స్కూల్స్, హాస్టళ్లను తక్షణమే మూసివేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శివవర్మ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌కి గుర్తింపు లేకుండా ఎక్కువమంది విద్యార్థులని నమోదు చేసుకొని వేల ఫీజులు దండుకుంటున్నారన్నారు. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి రూ.30 నుంచి రూ.60వేల వరకు హాస్టల్ ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు హాస్టల్లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఇరుకు గదుల్లో విద్యార్థులని ఉంచుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ స్కూల్స్, హాస్టళ్లను, సంక్షేమ హాస్టలను అధికారులు పర్యవేక్షించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్ హాస్టల్ పైన, సంక్షేమ హాస్టల్లో పైన సర్వే చేసి ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు, ఉపాధ్యక్షులు శివశంకర్, జిల్లా సహకారదర్శి సురేష్, కమిటీ సభ్యులు సురేష్, నరేష్ తదితరులు ఉన్నారు.

'లక్ష్మయ్య కుటుంబానికి అండగా ఉంటాం'

నవతెలంగాణ-వంగూరు

లక్ష్మయ్య కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. గురువారం అకాలంగా మృతి చెందిన కొమ్ము లక్ష్మయ్య సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నప్పటినుండి కష్టపడే గుణం కలిగిన వాడు లక్ష్మయ్య అన్నారు. ఆయన రాజకీయం సీపీఐ(ఎం) పార్టీతో మొదలుకొని భూమి భుక్తి పోరాటంలో ముందుండి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాడన్నారు. కార్యక్రమంలో మోపతయ్య, మాజీ జడ్పీటీసీ కేవీయన్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, గణేష్ రావు, శ్రీనివాసులుగుప్త, అమీదు, నారాయణరావు, యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ.మల్లయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిత్తం ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, మండల కమిటీ సభ్యులు శివరాములు, లక్ష్మయ్య, అంతయ్య, సౌత్ జిల్లా సీఐటీయూ కార్యదర్శి శ్రావణ్ కుమార్, రజియా బేగం, ఎస్‌బీఎం యజమాన్యం సాంబశివుడు, మల్లేష్, మల్లయ్య, మీసాల స్వామి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

ముగిసిన నవోదయ క్రీడా సమ్మేళనం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో బుధ వారం ప్రారంభమైన తెలంగాణా క్లస్టర్‌స్థాయి క్రీడా సమ్మేళనం గురువారం ముగిశాయి. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ యల్లన్న హాజరై మాట్లాడారు. రెండు రోజుల పాటు క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు.అనంతరం ఉత్తమ క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. తెలంగాణ జిల్లాల నవోదయ విద్యాలయాల నుండి ప్రత్యేక న్యాయ నిర్ణేతలు రెండు రోజుల ఎంపిక అనంతరం ఉత్తమ బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, వాలీ బాల్ క్రీడాకారులను రీజనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్, వ్యాయామ అధ్యాపకులు బి.సత్యజ్యోతి, వ్యాయామ శిక్షకులు పర్వేష్ మదన్, జి.భారతి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ సబితా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో దుర్వాసన వస్తుందన్నారు. కళాశాల ముందు కనీస వసతులు కూడా లేవని, కళాశాల పూర్తిగా శిథిలవస్థలో ఉందన్నారు. ప్రతి క్లాస్ రూమ్ ముందు తిరిగి చూసి పెచ్చులు ఊడిపోయి, గోడలు నెర్రలువారాయన్నారు. కొన్నిచోట్ల పైకప్పు కింద పడిపోయిందని, క్లాసు క్లాసులు అలాగే నడిపిస్తున్నారన్నారు. బాత్రూంలు పూర్తిగా అధ్వాన స్థితిలో ఉన్నాయన్నారు. వరండాలో కొన్ని క్లాసులు నడుపుతున్నారని, పైకప్పు ఎప్పుడు పెచ్చులు రాళ్లతో ఉన్నాయని ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. స్కూల్ ఆవరణయందు కొన్ని నెలలుగా చెత్తాచెదారం అలాగే వదిలేశారన్నారు. ల్యాబ్‌లు పూర్తిగా దుర్వాసనతో ఉన్నాయన్నారు. మున్సిపల్ కమిషనర్‌ను పిలిపించి ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వర్షం వచ్చినప్పుడు క్లాస్ రూమ్‌లో నీరు పడుతుందని, వంటగది పరిశుభ్రంగా లేదన్నారు. సమస్యలన్నీ వారంలోగా పరిష్కారం కావాలని ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారిని, ప్రిన్సిపాల్‌ను, హై స్కూల్ హెచ్‌ఎంను ఆదేశించారు.

సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ కె.సీతారామారావు
- సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- ప్రతి మిల్లు నుంచి రోజుకు రెండు ఏసీకేల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించాలి



నవతెలంగాణ-కందనూలు

సెప్టెంబర్ 30లోపు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కే.సీతారామారావు రైస్ మిల్లర్లకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లింగ్ చేసి ఎఫ్‌సీఐకు బియ్యం నిల్వలు అందించేలా రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువులోగా సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ డెలివరీ చేయాలన్నారు. ప్రతిరోజు ప్రతి రైస్‌మిల్ రెండు ఏసీకేల బియ్యాన్ని అందజేయాలన్నారు. ఈ విషయమై అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైస్ మిల్లుల వారీగా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. మిల్లర్లు పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరపాలన్నారు. ఇంకా ఇవ్వాల్సిన సీఎంఆర్ మేరకు రోజువారి ప్రణాళికతో మిల్లింగ్ జరిపి డెలివరీ చేయాలని మిల్లర్లకు సూచించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిర్ణీత సమయంలోగా అందజేయని వారిపై 6ఏ కింద కేసులు బుక్ చేసి, మిల్లును బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు సీజ్ చేస్తామని హెచ్చరించారు. 49,048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉండగా 10,730 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని నేటి వరకు అందించగా 38,318 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు 21.88 శాతం మాత్రమే సీఎంఆర్ పూర్తయిందని, మరింత వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, డీఎం ఆఫీస్ ఏఎం రాజేందర్ జిల్లాలోని రైస్ మిల్లర్లు డీటీఎస్‌లు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్

పెద్దకొత్తపల్లి : ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న పనుల గురించి గ్రామాల నుంచి వచ్చే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలా చేసినప్పుడే పనులు పెండింగ్‌లో ఉండవన్నారు. వచ్చే నెల నుంచి ధరణిలో మార్పులు వస్తాయని భూముల సమస్యలు ఏమైనా ఉంటే అప్పుడు దరఖాస్తులు చేసుకుంటే సమస్యలు పరిష్కరించడం వీలుగా ఉంటుందన్నారు. తహసీల్దార్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

పై అధికారులతో పనులు ఉండే వాటిని మాత్రం కలెక్టరేట్‌కు పంపితే వాటిని పరిష్కరిస్తామన్నారు. వాటిని తహసీల్దార్ కలెక్టరేట్‌కు పంపాలని ఆయన తహసీల్దార్ ఎండి.యూసుఫ్ అలీకి సూచించారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-బల్మూరు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు ఆవేదన వ్యక్తపరిచారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశా నాయక్, మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు లాల్ మహ్మద్, ఆంజనేయులు, భారీ మామ్ బాలయ్య, చిరంజీవి, గ్రామ పంచాయతీ కార్మికులు కొండయ్య, నిరంజన్, శంకర్, ఇజాస్, నిరంజన్, బాలయ్య, భాస్కర్, పర్వతాలు, నిరంజన్, లక్ష్మయ్య, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఇచ్చిన హామీలు వెంటనే నిలుపుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒకరోజు సమ్మెలో భాగంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కోటేశ్వర్‌కి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, కురుమయ్య, వెంకటరెడ్డి, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణయ్య, కారోబార్ కాజా, కాసిం, లక్ష్మి, అలివేల, మహేష్, చందు, అమ్ములమ్మ చిన్నమ్మ, పద్మ చిన్న నరసింహ, ఈశ్వర్, కురుమయ్య, రజిత, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ముందు ఒకరోజు సమ్మెను నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కతలప్పకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శిలు గొర్ల స్వామి, మైబుస్, మల్లేష్, జశ్వంత్, రవి, రాము, సుభాష్, నరసింహ, రాములు, జంపు మంగమ్మ, సుజాత, చెన్నమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మనెంట్ చేయాలని జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎం.దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఒక రోజు సమ్మె మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఇంద్రకంటి బాలస్వామి, ఉపాధ్యక్షుడు సిద్దయ్య, కార్యదర్శి దున్నపోతుల చంద్రయ్య, కంప్యూటర్ రవీందర్, బిల్ కలెక్టర్ భాస్కర్, గ్రామ పంచాయతీ కార్మికులు ఎల్లమ్మ, చంద్రమ్మ, గౌరమ్మ చంద్రకళ, నీళ్ల మల్లయ్య, ఆనందు, అశోక్, బాలమ్మ మహేష్, చంద్రకల్, మహాసముద్రం, చిన్నపరావుపల్లి, గంట్రావుపల్లి, కల్వకోల్, యాపట్ల, చిన్న కొత్తపల్లి, కొత్తయాపట్ల, మరికల్, నక్కలపల్లి వెన్నచర్ల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

10న కవిత్వం, పాటపై సదస్సు

నవతెలంగాణ-కందనూలు

నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో 10, 11 తేదీలలో కవిత్వం, పాటపై రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నట్లు నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్ష, కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య, వహీద్ ఖాన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా కవులు, గాయకులు రచయితలు, విద్యార్థులు సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గోవర్ధన్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-అచ్చంపేట

ఉప్పునుంతల మండలం పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ శారదను వేధించిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీ మహిళపై దాడులు, చిత్రహింసలు జరుగుతున్నాయి. భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. దళిత మహిళలు వేధిస్తున్న సంఘటన జిల్లాలో చర్చనీయంగా మారిందన్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎందుకు స్పందించడం లేదని, ప్రజా పాలనంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని ప్రగల్భాలు పలికిన మాజీ ఎమ్మెల్యే ఎక్కడ పోయిడని ప్రశ్నించారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా ఇన్చార్జి ఏసేఫ్, నాగన్న, తాలూకా అధ్యక్షులు కృపానందం, నాయకులు కళ్యాణ్ శేఖర్‌లు ఉన్నారు.

సోమశిల పార్క్ పనుల పరిశీలన

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ రేంజ్, సోమశిల, అమరగిరి రివర్ ప్రాంతంలో పర్యటించిన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ సీఎఫ్ శివాని డోగ్రే 'ఐఎఫ్ఎస్' అమరగిరి పర్యాటక ప్రాంతంలో రివర్ ఏరియాలో కాటేజీలు, వాచ్ టవర్ పనులు చేపట్టడానికి కొత్తగా ప్రాంతాన్ని పరిశీలించారు. సోమశిల పార్క్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించారు. జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ఫారెస్ట్ డివిజన్ అధికారులు తిరుమల రావు, రాంమూర్తి, రామ్ మోహన్, సుశాంత్, కొల్లాపూర్ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, సెక్షన్ అధికారులు కషన్న, ముజీబ్ గోరి, బాయ్యాన్న, శివ, జయరాజ్, మంజుల, బీట్ అధికారులు నాగార్జున గౌడ్, లక్ష్మయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

నేడు వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల క్రీడల టోర్నమెంట్ కం సెలక్షన్స్ 2024-25 ఈ విద్యా సంవత్సరం నిర్వహించుకొనుటకు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.గోవిందరాజులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసున్నారు. కావున జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల, కేజీబీవీలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు హాజరు కావాలని డీఈఓ గురువారం ఒక ప్రకటనలో కోరారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ బుర్ర శ్రీనివాస్ యాదవ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి కేసులపై ఎస్సై రాములు గౌడ్‌ను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ సీఐ మహేష్, కానిస్టేబుల్ మహేష్, వెంకటేశు, విష్ణు, మురళి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని జటప్రోల్‌లో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నాగిరెడ్డి లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు ఎద్దుల బొజ్జన్న, కృష్ణయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ యాదవ్, నరేందర్, ఆరిఫ్, తిరుపాలు, ఈదన్న, వంశీ ఉన్నారు.

పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి : బీఎస్ఎఫ్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం బహుజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మంతటి గ్రామ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు అవుతున్న మంచినీటి ప్లాంటు రిపేరు చేయించకుండా, విద్యార్థులను బోరింగ్ నీళ్ల తాగించడం దౌర్భాగ్యమైన పరిస్థితి అని, అదేవిధంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జిల్లా నాయకులు చందు ,మధు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది శంషాద్దీన్, మధ్యాహ్న భోజనం వడ్డించే వాళ్ళు వెంకటమ్మ రజిత లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి : జిల్లా వైద్యాధికారిణి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ - బల్మూరు

ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారిణి స్వరాజ్యలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఇతర గ్రామాల నుండి ఆరోగ్య కేంద్రానికి ఎప్పుడైనా ప్రజలు తమ అవసరాల నిమిత్తం రావచ్చని అందుకుగాను ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు వచ్చినందున సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నదని, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యం పట్ల వారిని చైతన్యపరచాల్సిన అవసరం వైద్య సిబ్బందికి ఉన్నదన్నారు. ప్రసూతి గది, మందుల నిల్వ ఉంచుగది, వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ తారాసింగ్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, ఎంపీహెచ్వో విజయ్‌కుమార్, సూపర్వైజర్ ఉమా, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఉప్పునుంతల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తారాసింగ్ పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను వైద్యాధికారి బిక్కు లాల్, స్వప్నను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో ఫార్మసిస్ట్ కుమారాచారి, శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్ ఉప్పాత్, రేణమ్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే

- ఆక్స్‌ఫర్డ్ బెస్ట్ అవైలబుల్ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్
- వాంతులు, విరేచనాలతో విద్యార్థుల అస్వస్థత







నవతెలంగాణ-అచ్చంపేట

లింగోటం గ్రామంలోని ఆక్స్ ఫర్డ్ బెస్ట్ అవైలబుల్ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ యింది. ఉదయం అల్పాహారం చేసిన 40మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో అస్వస్థకు గురయ్యారు. అంబులెన్సులలో ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వారికి చికిత్స చేశారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశించారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆస్పత్రి చేరుకొని విద్యార్థుల పరిస్థితిని తెలుసుకున్నారు. బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ నాసిరికమైన భోజనం పెడుతున్నారని ఆరోపించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు, గిరిజన సంఘం జిల్లా నాయకులు శంకర్ నాయక్ ఆస్పత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ప్రైవేటు హాస్టల్లో విద్యార్థుల భోజనాలపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందన్నారు. పాఠశాలలో 600 మంది పైగా విద్యార్థులు ఉంటున్నారు. సరైన వసతులు సౌకర్యాలు లేవన్నారు. వంటగది స్టోర్ రూమ్ పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాలం చెల్లిన కిరాణా సామాన్లు, కుళ్ళిపోయిన కూరగాయలతో వంట చేస్తున్నారని ఆరోపించారు. బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ఆస్పత్రికి వచ్చారు. విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది పాఠశాలకు వెళ్లి వంట చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. వర్షాలు వరుసగా కురుస్తున్నాయి. విష జ్వరాలు వ్యాప్తి జరిగే ప్రమాదాలు ఉన్నాయి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ జిల్లా వైద్య అధికారి డాక్టర్ తారాసింగ్ సూచించారు.

స్వచ్ఛదనం-పచ్చదనం పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ



నవతెలంగాణ - తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రగఢ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలకపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాలలో మంచినీటి వాటర్ పైపులైన్ లీకేజీ లేకుండా చూసే విధంగా, మురికి గుంటల దగ్గర ఆయిల్ బాల్ వాటర్ ట్యాంకిలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించి, సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు ఐడెంటి కార్డులు, పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ బాండ్‌లను అందజేశారు. జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ప్రధానమంత్రి సురక్షిత భీమా, పోస్టల్ బీమా రూ.520 గ్రామ పంచాయతీ ల ఖర్చుతో బీమాను చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల భాస్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు 5వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో వైస్ చైర్పర్సన్ మహాముదా బేగం ఖాదర్ పాషా డెంగ్యూ జ్వరం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని నంది వడ్డెమాన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప గౌడ్, జీహెచ్ఎం సంజీవ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డి, ఏపీఓ మల్లికార్జున్, ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, నాగిరెడ్డి, యాదగిరి రావు, హనుమంతు రావు, జయలక్ష్మి, ఏఎన్ఎం వెంకటమ్మ, టీప రాజు, ఎస్‌ఏ దేవదాసు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు. అలాగే పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్ స్వచ్ఛదనం-పచ్చదనం అమలును పరిశీలించి, బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కలుపు మొక్కలను తొలగించి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, వైద్య అధికారులు డా.శ్రీకాంత్, డా.మాధురి, పర్యవేక్షణాధికారులు రమేష్, గంగా, ఫార్మసిస్ట్ అశోక్ రెడ్డి, ఎల్‌టీ ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ కార్యాలయంలో పచ్చదనం-పరిశుభ్రతలో తహసీల్దార్ శ్రీరాములు, మండల వ్యవసాయ అధికారి నీతి రెడ్డి పాల్గొని ఉత్తమ ఏఈఓలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఈవోలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com



పునరావాస కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని జూరాలప్రాజెక్టు ముంపు గ్రామాలైన అనుగొండ, అంకెన్ పల్లి, గడ్డం పల్లి, దాధన్ పల్లి గ్రామాల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ గౌరవ సిక్త పట్నాయక్ పర్యటించారు. ఇక్కడి గ్రామాల ప్రజలు గత 15 సం.లుగా జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ (వెనక జలాలు) వ లన గ్రామాల్లోకి మొసళ్ళు, పాములు, తేళ్ళు తదితర విషపూరితమైన జంతు వులతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని, జీ.ఓ. నెం.1050 ద్వారా అనుగొండ, అంకెన్ పల్లి, దాధన్ పల్లి గ్రామాలకు పునరావాస కేంద్రా లుగా ప్రకటించినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు 15 సంవత్స రాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేయక, నూతన ఆర్ఆం Y సెంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజల ఇబ్బందులపై మక్తల్ ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు ఇట్టి పునరావస కేంద్రాల సమస్యల వీలైనంత త్వరగా పరిష్కరించే దిశ గా చర్యలు తీసుకుంటామని అన్నారు. పునరావాస కేంద్రాల పరిశీలన కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్, ఆర్డీఓ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ హన్మంతు, మాజీ ఎంపీటీసీ కుర్మయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, కుర్మరెడ్డి, నాగరాజు, రాజేందర్, రవీందర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ..
విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు : సీఐ



నవ తెలంగాణ - మరికల్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు అని సీఐ రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. గురువారం మరికల్ మండలంలోని చిత్తనూర్ ,ఎగ్లెస్పూర్‌లలో ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మరికల్ మండలంలోని సమస్యాత్మక గ్రామలైన చిత్తనూర్, ఎక్లాస్పూర్ లో మరికల్ పోలీసులు, కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని, ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతో పాటు గ్రామాలు ,పట్టణాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిత్యం కృషి చేస్తుందని అన్నారు. మరికల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరిగిన వెంటనే సంఘటన స్థలానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ చేరుకొని పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏరియాపై అవగాహన కొరకు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, ఆర్ఏఎఫ్ సీఐ లు రోషన్, రాజు, మరికల్ ఎస్సై 2 కృష్ణయ్య, ఏఎస్ఐ ఎల్లయ్య, మారికాల్ పోలీసులు ఏడ ఎస్ స్యాల్ పంప్ సిబ్బంది, ఆర్ఏఎఫ్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నవ తెలంగాణ - నర్వ

నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని కుమార్ లింగంపల్లి గ్రామానికి చెందిన దాసరి కురుమన్నకు వైద్య ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ మండల నాయకుడు దండు అయ్యప్ప రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. దాసరి కుర్మన్న గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం చేయించుకోవడానికి నర్వ మండల కేంద్రానికి చెందిన దళిత నాయకులు దండు అయ్యప్పను కోరగా తక్షణమే వైద్యం కోసమని ఆయన భా ర్యకు రూ. 5 వేల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జన్న, కొం డన్న, భీమన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీవో ధనంజయగౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ధనంజయగౌడ్ సూచించారు. గురువారం మండ లంలోని పులిమామిడి గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని విధులు, పాఠశాలలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు . అనంతరం ప్రభుత్వ ఎం పీపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు ఎంతమంది ఉన్నారు.. విద్యార్థులకు ఎలా బోధిస్తున్నారు.. తదితర అంశాలపై ఆరాదీశారు. అనంతరం తరగతి గదిలో వెళ్లి స్వయంగా ఎంపీడీఓ బోర్డుపై ప్రశ్నలు రాసి విద్యార్థులచే సమాధానం రాబట్టారు.

జైన ఆధ్యాత్మిక గురువుకు నివాళి

నవ తెలంగాణ - క్రిష్ణా



శాంతిని పెంపొందించి, అహింసా సందేశాన్ని వ్యాప్తి చెందడానికి కృషి చేసిన జైన హైందవ మత గురువు విజయ రాజ్ తిలక గురు వులకు ఘనంగా నివాళులర్పించారు. గురు వారం మండలంలోని కుస్నీలో గ్రామస్తులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవలే మరణించిన జైనమతా గురువు విజయ రాజ్ తిలక్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన గ్రామంలో జైనా మందిరాన్ని స్థాపించి శాంతిని, అహింస ఆధ్యా త్మికతాను విస్తారంగా బోధించారని ఆయన శిష్యుడు బాలరాజ్ తిలక్ పేర్కొ న్నారు. ఆయన 102 సంవత్సరాలు బతికి ఆయన భౌతికంగా మన నుంచి దూరమైన ఆయన బోధించిన తత్వాలు ఎప్పటికీ మనకు మార్గదర్శిగా ఉంటా యని తెలిపారు. గ్రామస్తులు ,యువకులు , మహిళలు ప్రజా ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు ఘన నివాళి

నవతెలంగాణ - మక్తల్



సీపీఐ(ఎం) మక్తల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళులర్పించారు. సీపీఐ(ఎం) పార్టీ అగ్ర నాయకుడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య శ్వాససంబంధ సమస్యతో ఆసుపత్రిలో మృతిచెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రా మరెడ్డి మాట్లాడుతూ బుద్ధదేవ్ మృతి కమ్యూనిస్టు ఉద్య మానికి, సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన పార్టీ నాయకునిగా ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఏరియా కమిటీ కార్యదర్శి పీ. ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజు, ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకుడు భరత్ కుమార్ , వీ.వెంకటయ్య లక్ష్మణ్ , ఎస్.ఎస్ ఆంజనేయులు, మంగలి సూర్య ప్రకాష్, గజలప్ప, చంద్రాములు పాల్గొన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షించడంలో ..
బ్లూ కోట్స్ సిబ్బంది సేవలు కీలకం : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

శాంతి భద్రతలు పరిరక్షించడంలో బ్లూ కోట్స్ సిబ్బంది సేవలు ఎంతో కీలకం అని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు.గురువారం ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించే సదుద్దేశంతో ప్రారంభి ంచబడిన డయల్ 100 సేవల నిర్వహణ పై జిల్లా కేం ద్రంలో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూ కోట్స్ సిబంధితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఎస్పీ హాజరై సిబ్బందికి బ్లూ కోట్స్ వాహనాలను ప్రొజెక్టర్ ద్వారా వాహనాలు తిరిగే రూట్ మ్యాప్‌ను, సమయాన్ని చూపిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ కు డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్ కి బ్లూ కోట్స్ సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి సంఘటన స్థలాన్ని చేరుకోవడం ద్వారా నేరం తీవ్రతను వీలైనంతవరకు తగ్గించవచ్చన్నారు. ముఖ్యంగా డయల్ 100 కాల్ వచ్చినప్పటి నుంచి త్వరగా సంఘటన స్థలాలకు చేరుకునేంత వరకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న తర్వాత బాధితులకు న్యాయం చేకూరే విధంగా విచారణ చేపట్టాలని అన్నారు. సమస్య పెద్దదైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించి స్టేషన్ సిబ్బందిని వినియోగించుకొని సమస్యను పరిష్కరించాలని





సూచించారు. డయల్ 100 కు వినియోగించే టాబ్ లాను జాగ్రత్తగా వినియోగించి 24 గంటలు నెట్వర్క్ లో అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డయల్ 100 విధులను నిర్వర్తించడం ద్వారా రాష్ట్ర పోలీసుల కీర్తి, జిల్లా పోలీసుల కీర్తి ఉన్నత స్థానాలకు ఎదుగుతుందని, ఒక్కరూ తప్పు చేస్తే యావత్ పోలీసు మొత్తానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. రాత్రి సమయాలలో ముఖ్యంగా పట్టణాల ప్రాంతాలలో గస్తీ లు నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ మొబైల్ ద్వారా, టాబ్ ల ద్వారా, లేదా సెట్ ద్వారా కమ్యూనికేషన్ సమాచారాన్ని సంబంధిత సిబ్బందికి చేరవేసి ప్రజల వద్దకు త్వరగా చేరుకునే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. సిబ్బందికి ఉద్యోగపరంగా ఎటువంటి సమస్యలున్న నేరుగా సంప్రదించవచ్చన్నారు. అనంతరం బ్లూ కోట్స్ సిబంది వాహనాలను తనిఖీ చేసి వాహనాలకు సంబంధించి ఎలాంటి రిపేర్స్ ఉన్న ఎంటీఓ కు చెప్పాలని,వాటిని వెంటనే రిపేర్ చేయించడం జరుగుతుందని సూచించారు. వాహనాలను ప్రతిరోజు శుభ్రపరుస్తూ, సమయానికి సర్వీసింగ్ చేయిస్తూ, కండిషన్లో ఉంచు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య, డయల్ 100 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బీ. రాము

నవతెలంగాణ - నారాయణపేట

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో కలెక్టరేట్ ముట్టడికి వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు అంబేద్కర్ చౌరస్తా నుంచి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పార్కు దగ్గర పోలీసులు అడ్డగించి రోడ్డుకు భారీ కేడ్లను అడ్డువేశారు. అక్కడే నాయకులు, ప్రజలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బీ. రాము, డివిజన్ నాయకులు కాశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని అన్నారు. అదికారంలోకి వచ్చి7 నెలలు కావస్తున్నా హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇచ్చిన అన్నీ హామీలతో పాటు ఆరు గ్యారంటీలను అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రుణమాఫీనీ కూడా హామీ ఇచ్చిన ప్రకారంగా ఆగస్టు15 లోపు రూ.2 లక్షల



రూపాయలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, తప్పులు పడిన వేలాది మంది రైతుల పేర్లను సరిచేసి వారికి బేషరతుగా రేషన్ కార్డు ప్రాతిపదికన లేకుండా రుణమాఫీ, ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పింఛన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు, ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. అనంతరం తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రతినిధిగా వచ్చిన తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎం. సలీం, బీ.యాదగిరి, జయలక్ష్మి, బోయిన్పల్లి రాము, మండల కార్యదర్శి బీ. నరసింహ, సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు డివిజన్ నాయకులు ప్రశాంత్, భగవంతు, చెన్నారెడ్డి, నారాయణ, హాజీ మలాంగ్ బాలకృష్ణ, ఏ నరసింహ, కృష్ణయ్య, చెన్నప్ప, రామాంజనేయులు, వెంకట్ రాములు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా నాయకురాలు సునీత, పార్టీ టౌన్ కార్యదర్శి కెంచనారాయణ, టౌన్ సహాయ కార్యదర్శి అంజి, టౌన్ నాయకుడు సాదిక్, సలీం, తాయర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయి, భాస్కర్, ఆజాద్, వెంకటేష్, బాలు మైనార్టీ కాలనీవాసులు లక్ష్మమ్మ, ఆశబీ, నర్మద, వెంకటమ్మ, చాంద్ బీ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని.. అధికారికంగా నిర్వహించాలి

- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు పాతపల్లి నరసింహ

నవతెలంగాణ - ధన్వాడ

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, సెలవు ప్రకటించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు పాతపల్లి నరసింహ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 9 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన హక్కుల దినోత్సవాలు ప్రతి జిల్లా ప్రతి మండలం ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. ఐక్యరా జ్యసమితి తీర్మానం ప్రకారం ఆగస్టు 9 న జరుగు తున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహి ంచాలన్నారు. ఆదివాసి గిరిజన తెగల హక్కులను పరిరక్షించడం, స్వయం పరిపాలన హక్కు జీవన విధానం, సంస్కృతి, వారి ఆచార వ్యవహారాలను గౌర వించడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు, విద్య, ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపు ఇచ్చిందని పేర్కొన్నారు. ఆగస్టు 9 ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని ఐక్యరాజ్యసమితి 1994 లో చేసిన తీర్మానంలో పేర్కొన్నదని తెలిపారు. భారత దేశంతో పాటు 90 దేశాలు ఐక్యరాజ్యసమితి



తీర్మానం పై సంతకాలు చేశాయని గుర్తు చేశారు. అంతటి ప్రాధాన్యత కలిగిన రోజును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా సెలవులు ప్రకటిం చాలన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 9వ తే దీన జరుగుతున్న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా సెలవును ప్రకటిం చాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసి గిరిజన తెగలు సవాళ్లను ఎదుర్కొం టున్నాయని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు, చట్టాలను కాలరాస్తోందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు 2023లో నూతన అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. దీంతో కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు బలవం తంగా అడవుల నుంచి గెంటివేయబడతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై గళమెత్తాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను, గిరిజనుల కొరకు ఉమ్మడి రాష్ట్రాల విభజన చట్టంలో ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటుతో పాటు గిరి జనులు బతుకుతెరువుకై వలసవాదులుగా మైదా నం ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు ఐటీ డీలను ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవె ళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ప్రత్యేకంగా 15 హా మీలు భాగంలో(3) గిరిజన తెగలకు కార్పొరేషన్ల ను వెంటనే అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రత్యక్ష పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు.



వివాహవేడుకల్లో.. కలెక్టర్

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్ లోని పాతపేట హనుమాన్ దేవాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన వివాహ వేడుకలలో కలెక్టర్ సిక్త పట్నాయక్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. తన వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్న సిబ్బంది తమ్ముడి వివాహానికి కలెక్టం హాజరై నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు అశోక్ కుమార్ , రవికుమార్ , వధూవరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో..
అడ్మిషన్ల గడువు పొడిగింపు

- స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 1,2, 3 సం.లో చేరేందుకు ఆగస్టు18 వరకు ఉన్న తేదీని ఆగస్టు 31 వరకు పొడిగించడం జరిగిందని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ పొందాలనుకున్న విద్యార్థులు తప్పనిసరిగా స్టడీ సెంటర్‌ని సంప్రదించాలని సూచించారు. మొదటి సంవత్సరం 2వ సెమిస్టర్ ఎగ్జామ్ జరగలేదని సెకండ్ ఇయర్ అడ్మిషన్ చేసుకోకుండా ఉండకూడదు. ఎగ్జామ్స్ జరగకపోయినా 2వ సం. అడ్మిషన్ చేసుకోవచ్చు. తదుపరి నెలలో సెకండ్ సెమిస్టర్ నోటిఫికేషన్ వస్తుంది. ఎగ్జామ్స్ జరిగిన జరగకపోయినా అడ్మిషన్ నోటిఫికేషన్ వచ్చినప్పుడు విద్యార్థులు తప్పకుండా అడ్మిషన్ పొందగలరని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు గమనిక 2వ సం. 3వ సం. అడ్మిషన్ నోటిఫికేషన్ వచ్చినప్పుడు తప్పకుండా అడ్మిషన్ పొందగలరని తెలిపారు.

అదపు తప్పి ద్విచక్రవాహనం బోల్తా

- ఒకరు మృతి , మరొకరికి తీవ్ర గాయాలు

నవ తెలంగాణ - ఊట్కూర్



ఆస్పత్రికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదపుతప్పి కింద పడడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఊట్కూర్ మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎర్గట్ పల్లి గ్రామానికి చెందిన చాపలి అభిషేక్ (18) తన చిన్నమ్మ బయటి సుజాతను బుధవారం కూలి ప్రదే శంలో పాము కాటు వేసింది. అప్పట్లో నారాయ ణపేటలో చికిత్స నిర్వహిం చుకున్నారు. గురువారం మళ్లీ మరోసారి వైద్య పరీక్షల నిమిత్తం నారా యణపేట కు ద్విచక్ర వాహ నంపై వెళ్తుండగా మండలంలోని తిప్రస్‌పల్లి - సింగారం గ్రామాల మధ్య రహదారిపై ఎద్దులు రావడంతో వాటిని తప్పించి క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయింది. దీంతో అభిషేక్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సుజాతకు తీవ్ర గాయాల య్యాయి. ఈ విషయం తెలుసుకొని పోలీ సులు సంఘటన స్థలానికి చేరు కొని గాయపడిన పైటి సుజాతను నారా యణపేట ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం మహబూబ్ నగర్ తరలించినట్లు విశ్వాస నీయ సమాచారం.



నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | ఆగస్టు 09, 2024 | www.navatelangana.com

భూ సంస్కరణల అమలుకు పోరాటం

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో భూమిలేని పేదలందరికీ భూ సంస్కరణలు అమలు చేయాలని పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి కోరారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో మరణించిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్యకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భూ సంస్కరణలు అమలుపరిచి భూమిలేని పేదలందరికీ భూమిని పంచి సామాజిక అసమానతలను నిర్మూలించారని అన్నారు. ప్రభుత్వ యాజమాన్యంలో నూతన పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. విద్యా వైద్యాన్ని ప్రభుత్వ ఆధీనంలో ఉంచి ప్రైవేటీకరణకు అడ్డుకట్టలు వేశారన్నారు. తాను సీఎంగా ఉన్నంతకాలం రాష్ట్రంలో ప్రజాస్వామిక వాతావరణాన్ని ప్రోత్సహించారని, ప్రజలు తమ హక్కుల కోసం స్వేచ్ఛగా పోరాటాలు, ఉద్యమాలు చేసే స్థితిని కల్పించారని అన్నారు. ప్రశ్నించే తత్వం ఉండాలని, ప్రభుత్వాలు చేసే తప్పిదాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ నిలదీస్తూ ఉండే సౌభ్రాతృత్వం వాతావరణం కల్పించారనిన్నారు. సీపీఐ(ఎం) పార్టీ విధానాలను నిర్ణయాలను నిబద్ధతతో అమలుపరుస్తూ జీవితాంతం ప్రజానీకానికి అండగా ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు. బుద్ధదేవ్ భట్టాచార్య స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో భూమిలేని పేదలందరికీ భూమిని ఇచ్చేంత వరకు సీపీఐ(ఎం) పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ , ఉప్పేర్ నరసింహ , మద్దిలేటి, షేక్షావలి , చిన్న నరసింహ , అశోక్ , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన



మల్దకల్ : మండలంలోని నాగర్‌దొడ్డి, శేషంపల్లి , పాల్వాయి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను , వైకుంఠ దామాలు, పంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యదర్శి కాంతమ్మ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకుంఠధామాలు, గ్రామ పంచాయతీలు, పల్లె ప్రకృతి వనాలు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయని , వెంటనే అధికారులు స్పందించి అన్ని బాగు చేయాలని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డికి సూచించారు. గ్రామపంచాయతీ భవనాలు చాలా పురాతన కాలం నాటివి అని, వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు. పాఠశాల భవనాలు కూడా చాలా మటుకు అస్తవ్యస్తంగానే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. దీనిపై ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేసి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్లో ఫ్రైడే.. డ్రై డే



నవ తెలంగాణ - ఊట్కూర్

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఉట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఎస్సీ హాస్టల్, హాస్టల్ భవనం చుట్టుపక్కల ఇండ్లను వైద్య బృందం సందర్శించింది. సీజనల్ వ్యాధులు, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఫ్రైడే .. డ్రైడేను పకడ్బందీగా ఏ విధంగా నిర్వహించాలి, దోమకాటు నుంచి ఏ విధంగా రక్షించుకోవాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం హాస్టల్లోని గదులను ఏ సీ ఎం కెమికల్ తో స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవానీ, ఆరోగ్య విస్తరణాధికారి విజయకుమార్, పర్యవేక్షకులు నర్సింహులు, గ్రామ సెక్రెటరీ శ్రీనివాసరావు , హాస్టల్‌వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి నారాయణపేట జిల్లా నుంచి వచ్చిన రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు శంకర్, బుగ్గేశ్వర్, చంద్రశేఖర్,గోపాలకృష్ణ అంగన్వాడీ టీచర్స్ ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయుడు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు రూ.54 లక్షల 6 వేల 264 రూపాయల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు మున్సిపల్ చైర్పర్సన్ మనోరమవెంకటేష్, కౌన్సిలర్ సుదర్శన్ గౌడ్, ఇంతియాజ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

వివాహ, నామకరణ వేడుకల్లో.. మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలలో జరిగిన వివాహ , నామకరణ వేడుకల్లో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మా వెంకట్ రెడ్డి, అమరవాయి కృష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూధన్ బాబు, కుర్వ శ్రీను, శ్రీధర్,సురేష్, చిన్నా పాడు ఆంజనేయులు, పెద్దపాడు తోట రాముడు, అంజిరెడ్డి, ఆంజనేయులు, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పల్లాన్న, రంగస్వామి గౌడ్, అనంతపురం రాముడు, బిల్డర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి శిక్షణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ కే.రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి శిక్షణకు బీసీ నిరుద్యోగ యువతీ, యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ,నెలకు రూ.4000/లు స్టైఫెండ్ , స్టడీ మెటీరియల్, భోజన వసతి, టీషర్టు, బ్యాగ్, టూల్ కిట్, సర్టిఫికెట్, జాబ్ ప్లేస్మెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్.ఎస్.సీ, ఇంటర్, ఐటిఐ మరియు డిప్లొమా ఉత్తీర్ణులై, 18 నుంచి 25 సంవత్సరాల వయసు గలవారు, కులం సర్టిఫికెట్స్ , తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్‌లో ఈ నెల 8 నుంచి 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కోర్సుల వివరాలు రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, డిష్ వాషర్, ఎయిర్ కండిషనర్ రిపేర్, ఇన్స్టాలేషన్ గ్యాస్ చార్జింగ్, ఎల్ టి వి, ఓ ఎల్ ఈ డి మానిటర్, మైక్రోవేవ్ ఓవెన్, వాటర్ ప్యూరిఫైర్, బేసిక్ హెచ్ ఏ రిపేర్ , ఇన్స్టాలేషన్. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మిగితా వివరాలకు ఫోన్ నెంబర్ 08546-293022 సంప్రదించాలని కోరారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రసాద్ స్కీం భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఈ నెల 25న దేవదాయ శాఖకు అందజేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత టూరిజం శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆలంపూర్ పట్టణంలోని జోగులాంబ దేవస్థానంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన ప్రసాద్ స్కీం భవనాన్ని కలెక్టర్ టూరిజం శాఖ, పురావస్తు శాఖ, రెవెన్యూ శాఖ మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రౌండ్ ఫ్లోర్‌లో గల 300 మందికి సరిపడే అన్నదాన సత్రాన్ని, వంటగది, స్త్రీలు, పురుషులు వేరువేరుగా వినియోగించుకునే విధంగా నిర్మించిన మరుగుదొడ్ల పను లను పూర్తి చేయాలన్నారు. తాగునీరు, వంటలు చేసే ఒదుకు ఉపయో గించుకునే విధంగా మిషన్ భగీరథ నీరు అందించాలని అన్నారు. మరుగుదొడ్లు , తది తర అవసరాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి అవసరాలకు అనువైన స్థలం పరిశీలిస్తే బోర్ వేసేందుకు నిధులు అంద జేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని మెయిన్ వాటర్ పైప్ లైన్ నుంచి నీరు తీసుకోవద్దని సూచించారు. భవనంలో అసంపూర్తిగా ఉన్న దుకా ణాల సముదాయ పనులను పూర్తి చేసి టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు.పుష్కర ఘాట్, దేవస్థానానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. పార్కింగ్ స్థలంలో అవసరమైన పనులను చేపట్టి టెండర్ టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. దేవాలయ పరిసరాలనుశుభ్రపరిచి, వ్యర్థ వస్తువులను తొలగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలతో పాటు, ప్రసాద్ స్కీం భవనాన్ని, పుష్కర ఘాట్, పార్కింగ్ స్థలాలను పరిశీ లించారు.పై అంతస్తులలో భక్తుల కోసం నిర్మిస్తున్న రూమ్‌ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దేవా లయానికి వచ్చే భక్తులకు ఎలా ంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసి వెంటనే గ్రౌండ్ ఫ్లోర్ అందజేయాలని, మిగతా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రాజెక్టు ముఖ్య అధికారి అనంతరావు, కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ డా. రోహిణి పాండే, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, దేవదాయ శాఖ ఈవో పురేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలు ఆపద సమయంలో ఉపయోగించే డయల్ - 100 కాల్స్ పట్ల తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలని , ఆలస్యం చేయకుండా సిబ్బంది లేదా అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ టీ.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులతో ఈ నెల 6న డీజీపీ హల్ఫ్ ఇయర్లీ నేర సమీక్ష నిర్వహించి పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత దగ్గరగా చేర్చి మెరుగైన సేవలను అందించేందుకు ఆయా కమిషనరెట్‌ల సీపీలకు , ఎస్పీలకు ట్రాఫిక్ నియంత్రణ , డయల్ - 100 కు తక్షణమే స్పందించడం, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచడం, సిబ్బంది సంక్షేమం, పోలీస్ వాహనల నిర్వహణ, ప్రాపర్టీ నేరాల చేధన, నియంత్రణ, అధికారులు, సిబ్బందిని గ్రామాల ప్రజలతో కమ్యూనికేషన్ పెంచుకోవడం వంటి అంశాల పై సూచనలు చేశారు. బుధవారం ఎస్పీ జిల్లా పోలీస్ అధికా రు లతో సమీక్షా నిర్వహించి ఆయా అంశాలను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పరిధిలో ఎక్కడ ఏమీ జరిగిన వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించేలా ప్రజలతో కమ్యూనికేషన్ పెంచుకోవాలని, తద్వారా నేరాలను ముందే అంచనా వేసి నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విజిబుల్ పోలిసింగ్‌ను మరింత పెంచాలని, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే అంచనా వేయాలని సూచించారు. జిల్లాలో ట్రాఫిక్ ను ఇంకా క్రమబద్ధీకరణ చేయాలన్నారు. జిల్లా లో అవసరమైనా చోట ట్రాఫిక్ జంక్షన్‌ల ఏర్పాటు ప్రదేశాలను గుర్తించాలని, ఎర్రవల్లి చౌరస్తాలో ఐకాన్ ట్రాఫిక్ జంక్షన్‌ను ఏర్పాటు చేయాలని , అందుకు అవసరమైన బారికేడ్స్, డివైడర్స్, సిగ్నలింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ ఎస్సైని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో రిసెప్షనిస్ట్, అధికారులు గౌరవంతో మెలగాలని, వారితో పోలైట్‌గా మాట్లాడుతూ వారి సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలిగించాలని అన్నారు. సిబ్బంది కూడా ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఆపద సమయంలో ఉపయోగించే డయల్ - 100 కాల్స్ పై ఎలాంటి అలసత్వం చూపొద్దని , నిర్ణీత సమయంలో బ్లూ కోల్ట్స్/ పెట్రో కార్స్ సిబ్బంది అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ పరిధిలో ఉన్నా రౌడీ షీటర్ లపై నిరంతర నిఘా ఉండాలన్నారు. ప్రస్తుతం వారు ఏమీ చేస్తున్నారు, ఎక్కడ ఉంటున్నారు.. తదితర విషయాలను అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. సమస్యలనూ సృష్టించే ట్రబుల్ మంగర్స్‌ను గుర్తించి వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసేందుకు ప్రపోజల్ పంపాలన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి కేటాయించిన వాహనాల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వాహనాల నిర్వహణపై ప్రతి నెల తనిఖీలు చేపట్టి నిర్వహణ తీరుపై రిపోర్ట్ ఇవ్వాలని ఎంటీఓ అధికారికి సూచించారు. ప్రాపర్టీ నేరాలు జరగకుండా రాత్రి సమయాలలో విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని, ఇదివరకే జరిగిన మిగిలి ఉన్న నేరాలను త్వరగా ఛేదించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్‌టీడబ్ల్యూఎస్ వారంట్‌లు పెండింగ్ లేకుండా ఎక్సీక్యూట్ చేయాలని, రోజు వాహన తనిఖీలు చేపట్టి ఈ చలన్స్ కేసులు నమోదు చేయాలని, యూటీ కేసులు పెండింగ్ లేకుండా త్వరగా విచారణ చేపట్టి కోర్టు లో చార్జీ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మెలగాలని, పోలీస్ ఇమేజ్‌ను తగ్గించే ఎలాంటి చర్యలకు పాల్పడిన క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేల మెలగాలని ఎస్పీ సూచించారు. ఈ సమీక్షలో డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ ఇన్స్పెక్టర్ జమ్ములప్ప, గద్వాల్, ఆలంపూర్, శాంతీనగర్ సీఐ లు బీమ్ కుమార్, రవి బాబు, టాటా బాబు, జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల ఎస్సై లు, ట్రాఫిక్, ఐటీ విభాగాల ఎస్సైలు పాల్గొన్నారు.

వారంలో మూడు రోజులు సదరం క్యాంప్

• కలెక్టర్ బీఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం, బుధవారం, శుక్రవారం క్రమంగా సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ,డీఆర్డిఓ నర్సింగరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు అర్హత సర్టిఫికెట్స్ కొత్తవి, రెన్యువల్ పొందేందుకు ముందుగానే మీ సేవ కేంద్రాలలో ఆగస్టుకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. నిర్ణయించిన తేదీల ప్రకారం.. ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరు కావాలసి ఉంటుందన్నారు. ఈ నెల 13, 20, 27వ తేదీలలో కంటి మరియు శారీరక మానసిక వికలత్వం గల వారికి, 14, 21, 28వ తేదీలలో శారీరక వికలత్వం గల వారికి, 9, 16, 23, 30 తేదీన చెవిటి, మూగ , వికలత్వం గల వారికి క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాంప్‌నకు హాజరైన వారికి అదేరోజు సదరం సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు.

బాలింతలకు పౌష్టికాహారం అందించాలి



నవ తెలంగాన - గట్టు

మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఏఎన్‌ఎమ్‌లు, అంగన్వాడీ టీచర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీడబ్ల్యూ సుధారాణి హాజ రై మాట్లాడుతూ గ్రామాల్లోని ఆశా వర్కర్లు బీపీ, షుగర్ ప్రతి ఒక్కరినీ పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రతిరోజు రిపోర్టుఅందజేయాలని అన్నారు. టీచర్లకు అంగన్వాడీ కేంద్రాల్లోని బాలింతలు , గర్భిణులు, అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య , ఏపీఎం సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

జూరాలకు స్వల్పంగా పెరిగిన వరద

• 42 గేట్లు ఎత్తివేత - కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర గురువారం నాడు అధికారులు ఇచ్చిన సమాచారం వరకు.. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుల ప్రాంతం నుంచి నారాయణపూర్ డ్యాం నుంచి 3 లక్షల 15వేల క్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతోంది. జూరాలలో 42గేట్లు ద్వారా 2 లక్షల 92క్యూసెక్కులు నీరు శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం 317.680 నీటిమట్టం ఉండగ జూరాల జూరాల జెన్కో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్లో 20 వేల 474 జల విద్యుత్ కేంద్రం ద్వారా దిగువకు వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750 బీమా టు 750 కోయిల సాగర్ 630 , లెఫ్ట్ కెనాల్‌కు 820 , రైట్ కెనాల్‌కు 658 ఫైనల్ కాలువకు 850 క్యూసెక్కుల నీటిని భీమా లిఫ్ట్ టు 750 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు నుంచి మొత్తం మీద దిగువకు 3 లక్షల 18వేల 831 క్యూసెక్కుల నీటిని శ్రీశైలలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు..

మాచర్లలో .. నర్సరీ పరిశీలన

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలోని నర్సరీని ఎంపీడీవో చెన్నయ్య గురువారం పరిశీలించారు. అక్కడి కూలీలతో ఆయన మాట్లాడుతూ మొక్క లను చాలా జాగ్రత్తగా పెంచాలని సూచించారు. ఈ మొక్కలను తీసుకువెళ్లి ఇతర ప్రదేశాలలో నాటుతారని, చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంటుందన్నారు . ఆయనతో పాటు ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీల ఎన్నిక



నవ తెలంగాణ - అలంపూర్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీలను గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామాలలో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు గుందిమల్ల, బుక్కపురం, కోనేరు గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఉపాధి కూలీలకు చెల్లించవలసిన కూలి డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.

గొందిమల్ల గ్రామ కమిటీ..



మండలంలోని గొందిమల్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా తెలుగు రామాంజనేయులు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బుక్కపురం గ్రామ కమిటీ..

బుక్కాపురం గ్రామఅధ్యక్షులుగా నాగ మద్దయ్య ప్రధాన కార్యదర్శిగా సూరారెడ్డి తో పాటు ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కోనేరు గ్రామ కమిటీ..

కోనేరు గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిన్న చెంచన్న, ప్రధాన కార్యదర్శిగా నరసింహ, గ్రామ కమిటీ సభ్యులుగా కాశన్న, మద్దిలేటి, చంద్రుడు, అయ్యన్న, శేషన్న, పెద్ద రాముడు, కే.రాముడు, నాగేంద్ర, శేఖర్ గౌడ్, గణపతి రెడ్డి, జగదీశ్ రెడ్డి, భూషణ, వెంకటేష్, స్వాములు, వెంకటస్వామి, సుగుర్‌లతో పాటు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గుందిమల్లలో సీసీ రోడ్ వేయాలి..

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు



పతెలంగాణ- అలంపూర్

అలంపూర్ మండల పరిధిలోని గుందిమల్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రాథమిక పాఠశాల వరకు సీసీ రోడ్ వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యలో గుందిమళ్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై సర్వే నిర్వహించరు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి స్కూల్ వరకు సీసీ రోడ్ కోసం గతంలో భూమిపూజా చేసిన ఇంతవరకు రోడు వేయలేదని, ప్రస్తుతం వర్షాకాలంలో రోడ్ పై వర్షం నీరు నిలిచి చెరువును తలపిస్తోందని విమర్శించారు. పాఠశాల విద్యార్థులు, ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని, పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. బురద నీటిలో ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు వేయని పక్షంలో ప్రజలను సమీకరించి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాజు, ఆంజనేయులు, చాంద్ బాషా, వెంకటేశ్వర్లు, నరసింహా, నాగరాజు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.